RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

ఆదివారం 6 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 364 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- అధికారులకు కీలక సూచనలు చేసిన స్పీకర్, ఛైర్మన్
- అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, వసతులపై స్పీకర్, మండలి ఛైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం
- సభ్యులు కోరిన సమాచారం త్వరగా అందించాలని స్పీకర్ ఆదేశం - భద్రతా ఏర్పాట్లపై ఆరా
- సభలో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు



హైదరాబాద్

సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్? కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, - మిగతా3లో



## డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

- 'మొబైల్ వినియోగానికి క్రీడలే పరిష్కారం'
- 'విద్యార్థుల్లో డ్రగ్స్, స్క్రీన్ టైం విషయంలో అప్రమత్తంగా ఉండాలి'
- ఉపాధ్యాయులకు ప్రధాని మోదీ సూచన
- విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ సూచన
- పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా క్రీడల వైపు మళ్లించాలని పిలుపు

## ఇక సిరిసిల్ల, సిద్ధిపేటలపై దండయాత్రే

- సీట్లు పెరిగితే 117, ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం
- వచ్చేసారి కూడా తెలంగాణలో ఇందిరమ్మ పాలన వస్తుంది.
- వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే
- నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శ్రీకారం
- రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం
- నకిరేకల్‌లోని రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్
- ప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారు
- తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం



హైదరాబాద్

ఏ విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్?ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్ధిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్ధిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన పోవాలి - మిగతా3లో



## ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో కీలక మార్పులు

- పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం
- పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లను నియమించిన కాంగ్రెస్ అధిష్టానం
- ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యులుగా పీవీ మోహన్ నియామకం
- ఆదేశాలు జారీ చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్



## అసెంబ్లీ ఎన్నికల వేళ 4 రాష్ట్రాల్లో జనగణన

- ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!
- ఉత్తరాఖండ్, గోవా, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్‌లో జనగణన షెడ్యూల్ రిలీజ్
- 2026 డిసెంబర్ 1 నుంచి 2027 జనవరి 4 వరకు నిర్వహణ
- వచ్చే ఏడాదే 4 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

## ఫ్యూచర్ సిటీలో మెగా ప్రాజెక్ట్



- తెలంగాణకు భారీ డేటా సెంటర్.. రూ.70 వేల కోట్ల పెట్టుబడి!
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లు
- తెలంగాణ ప్రభుత్వం, టీసీఎస్, హైపర్ వాల్ట్ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం
- తెలంగాణలో ఓపెన్ ఏఐకు అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసే దిశగా ఈ ప్రాజెక్టు కీలకం
- తెలంగాణను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంలో.. భారీ పెట్టుబడులు కీలక పాత్ర పోషిస్తాయి
- టాటా, టీసీఎస్, హైపర్ వాల్ట్ వంటి సంస్థల భారీ పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయి

హైదరాబాద్

తెలంగాణలో భారీ పెట్టుబడులకు మరో అడుగు పడింది. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్లలో ఒకటిగా నిలిచే ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. సుమారు రూ.70 వేల కోట్ల పెట్టుబడితో.. 1 గిగావాట్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్ సమీపంలోని.. కొంగరకలాన్ ఫ్యూచర్ సిటీలో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో.. తెలంగాణ ప్రభుత్వం, టీసీఎస్, హైపర్ వాల్ట్ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం - మిగతా3లో




## కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే

- ఢిల్లీలో కేబినెట్ విస్తరణపై చర్చ జరగలేదు
- కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపై మాత్రమే చర్చ జరిగింది
- కేబినెట్ విస్తరణపై హై కమాండ్ నుండి ఎలాంటి సమాచారం లేదు
- మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం

సురేఖ ఎపిసోడ్, కేబినెట్ విస్తరణపై మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్

తెలంగాణలో కేబినెట్ విస్తరణ అంశం, కొండా సురేఖ ఎపిసోడ్‌పై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించినట్టు ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కేబినెట్ విస్తరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టానుసారం జరుగుతుందని తెలిపారు. మీడియా చిట్ చాట్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే. ఢిల్లీలో కేబినెట్ విస్తరణపై చర్చ జరగలేదు. కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపై మాత్రమే చర్చ జరిగింది. కేబినెట్ విస్తరణపై హై కమాండ్ నుండి - మిగతా3లో




## మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది

- నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్యానికి మీడియా, న్యాయవ్యవస్థ కీలకం
- మీడియా రంగంలో విశ్వసనీయత సంక్షోభం సమస్య మరింత తీవ్రమైంది
- ప్రజాస్వామ్య పురోగతికి స్వతంత్ర మీడియా ఎంతో ముఖ్యం
- ప్రజలు, సమాజం కోసం పనిచేస్తే క్రెడిబిలిటీ తిరిగి సాధించొచ్చని సూచనలు

మహాన్ న్యూస్

## చేయూత పెన్షన్ పథకం




అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 15-09-2026లోపు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు.


మరిన్ని వివరాలు లేదా సందేహాల నివృత్తి కోసం 9247524051 నంబర్‌ను సంప్రదించవచ్చు.

డి.ఆర్.డి.ఏ., రంగారెడ్డి జిల్లా.

కొత్త పెన్షన్ దరఖాస్తులపై ముఖ్యమైన మార్పులు చేయూత పెన్షన్ పథకం కింద కొత్త పెన్షన్ల మంజూరు కోసం దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ డేటా ఎంట్రీ, ధృవీకరణకు సంబంధించి పలు ముఖ్యమైన మార్పులు చేసినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ సి. నారాయణ రెడ్డి తెలిపారు. 1. దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు: కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువును 15-09-2026 వరకు పొడిగించారు. 2. ఒంటరి మహిళల పెన్షన్: ఒంటరి మహిళల దరఖాస్తులకు సంబంధించి ాహసీల్దార్ /ఎంపీడీఓ /మున్సిపల్ కమిషనర్ నిర్వహించే లిను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం తప్పనిసరి కాదు. 3. వితంతు పెన్షన్: వితంతు పెన్షన్ దరఖాస్తుదారులు మరణించిన భర్తకు సంబంధించిన మరణ ధృవీకరణ పత్రం, ఆధార్ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం తప్పనిసరి కాదు. 4. దివ్యాంగుల పెన్షన్: దివ్యాంగుల పెన్షన్ దరఖాస్తుదారులు ధృవీకరణ పత్రాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం తప్పనిసరి కాదు. 5. దరఖాస్తుల శోధన సదుపాయం: ఆన్‌లైన్‌లో కొత్తగా నమోదు చేసిన పెన్షన్ దరఖాస్తుల వివరాలను సాధారణ ప్రజలు తెలుసుకునేందుకు ాాఖుతీఎ్ట్ర రాజుఅశీఅ అందుబాటులోకి తీసుకువచ్చారు. 6. కేటగిరీ మార్పు/గతంలో నిలిపివేయబడిన పెన్షన్లు: గతంలో పెన్షన్ మంజూరై, కొంతకాలం అనంతరం వివిధ కారణాల వల్ల నిలిపివేయబడిన, ప్రస్తుతం లైవ్ పెన్షనర్ కాని వారు కొత్త దరఖాస్తు ఫారం ద్వారా తమ వివరాలను తిరిగి నమోదు చేసుకోవచ్చు. 7. కల్లుగీత కార్మికుల పెన్షన్: కల్లుగీత కార్మికుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేవారు "ఏతీవవ టశీతీ ఖుజూజూవతీ" ధృవీకరణ పత్రం/గుర్తింపు కార్డును అప్‌లోడ్ చేయాలి. ఈ ధృవీకరణ పత్రం వ్యక్తిగత కల్లుగీత కార్మికులకు లేదా కల్లుగీత సహకార సంఘం సభ్యులకు సంబంధించి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్/సీఐ ద్వారా జారీ చేయబడినదై ఉండాలి.

8. చేనేత కార్మికుల పెన్షన్: చేనేత కార్మికుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేవారు ూా.ఇ. ఖుఅస్రశ్రీశీఎం ద్వారా జారీ చేయబడిన ధృవీకరణ పత్రం/గుర్తింపు కార్డును అప్‌లోడ్ చేయాలి. ముఖ్య గమనిక సంబంధిత పెన్షన్ కేటగిరీకి తప్పనిసరిగా అవసరమైన ధృవీకరణ పత్రాన్ని ఆన్‌లైన్ డేటా ఎంట్రీ సమయంలో అప్‌లోడ్ చేయలేకపోయినట్లయితే, దరఖాస్తు ధృవీకరణ సమయంలో సంబంధిత వెరిఫికేషన్ అధికారికి సమర్పించవచ్చు. అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 15-09-2026లోపు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు. మరిన్ని వివరాలు లేదా సందేహాల నివృత్తి కోసం 9247524051 నంబర్‌ను సంప్రదించవచ్చు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి డి.ఆర్.డి.ఏ., రంగారెడ్డి జిల్లా

## ప్రేమేంద్ర మిత్ర గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




ప్రేమేంద్ర మిత్ర గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము, 4 సెప్టెంబర్ 1904 రోజున మరణము, 3 మే 1988 రోజున మరణము బెంగాలీ భాషలో ఒక జాయతీయ కవి రచయిత మరియు చిత్ర దర్శకుడు అతను బెంగాల్ సైన్స్ ఫిక్షన్ ను కూడా అభ్యసించాడు మానవాళిపై అతని విమర్శ అది మనుగడ సాధించాలంటే మానవులు తమ భేదాలను మరిచి ఐక్యంగా ఉండాలి అని నమ్మకానికి దారితీసింది పుట్టింది, 4 సెప్టెంబర్ 1904 వారణాసి యునైటెడ్ ప్రావిన్సెస్ బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం భారతదేశంలోని ఉత్తరప్రదేశ్లో ఉన్నది మరణము, 2 మే 1988 వయస్సు 83 సంవత్సరములు మరణ స్థలము కలకత్తా పశ్చిమ బెంగాల్ భారతదేశం విద్య సౌత్ సబర్బన్ స్కూల్ మెయిన్ స్కాటిష్ చర్చ్ కాలేజ్ అశుతోష్ కాలేజ్ వృత్తులు కవితా రచయిత దర్శకుడు జీవిత భాగస్వామి బినామిత్ర రచన వృత్తి శైలులు, సైన్స్ ఫిక్షన్, దెయ్యాల కథలు, పద్యాలు, డిటెక్టివ్ ఫిక్షన్, జానపద కథ, యుక్త వయసు కథ, ప్రముఖ అవార్డులు రవీంద్ర పురస్కార్ పద్మశ్రీ కదలిక కల్లోల్ చిన్న పత్రిక ఉద్యమం జననము మరియు కుటుంబము ప్రేమేంద్ర మిత్ర, 4 సెప్టెంబర్ 1904 రోజున తన తండ్రి పనిచేసే వారణాసిలో జన్మించినాడు అతని పూర్వీకుల ఇల్లు పశ్చిమబెంగాల్లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలోని రాజపూర్ లో ఉంది అతను కొన్నగర్ పశ్చిమబెంగాల్లోని హోలీ జిల్లా యొక్క ప్రసిద్ధి మిత్ర కుటుంబానికి చెందినవాడు అతని తండ్రి పేరు జ్ఞానేంద్రనాథ్ మిత్ర మరియు అతని తల్లి సుహాసిని దేవి అతని తాత పేరు శ్రీనివాస్ మిత్ర అతను చిన్న వయసులోనే తన తల్లిని కోల్పోయినాడు జీవితం ప్రేమేంద్ర మిత్ర భారతదేశంలోని వారణాసిలో జన్మించినాడు అక్కడ అతని తండ్రి జ్ఞానేంద్రనాథ్ మిత్ర ఇండియన్ రైల్వేస్ లో ఉద్యోగిగా ఉండేవాడు ఆ కారణంగా అతనికి భారతదేశంలోని అనేక ప్రదేశాలకు ప్రయాణించే అవకాశం లభించింది చిన్నతనంలోనే తల్లిని కోల్పోవడంతో అతను ఉత్తరప్రదేశ్ లోని తన తాతయ్య నాన్నమ్మల పెంపకంలో పెరిగినాడు తన తర్వాత జీవితాన్ని కలకత్తా ప్రస్తుతం కోల్కత్తా మరియు డాకాలు తెలిపారు అతను స్కూల్ మెయిన్ లో విద్యార్థిగా ఉండి కలకత్తాలోని స్కాటిష్ చర్చ్ కాలేజీలో బిఏ లో చేరాడు కానీ ఉన్నత విద్య కోసం దానిని మధ్యలోనే వదిలేశాడు రవీంద్రనాథ్ ఠాగూర్ స్నేహితుడైన లియోనార్డ్ ఎల్మో హీర్స్‌తో కలిసి శాంతినికేతన్ వ్యవసాయం చేశారు ఆయనకు ఆసక్తి లేకపోవడంతో ఆయన తిరిగి చదువు వైపు మళ్లాడు మొదట డాకాలు అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు ఆ తర్వాత నైట్ 25 లో కలకత్తాలోని అశుతోష్ కళాశాలలో దినేష్ చంద్రసేన్ పరిశోధనలకు సహాయకుడా చేరాడు ముఖ్యంగా ఆయన సృష్టించిన గద్దన బెంగాలీలో అన్నయ్య ఘన అని అర్థం పాత్ర ఆయనకు ప్రజాదరణ తెచ్చిపెట్టింది ఈరోజు ప్రేమేంద్ర మిత్ర గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోఆర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌర అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ గంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

## చేయూత పెన్షన్లు అప్లై చేసుకునేవారికి శుభవార్త.. కీలక వెసులుబాటు!







తెలంగాణ ప్రభుత్వం చేయూత పథకం కింద కొత్త సామాజిక పింఛన్ల విషయంలో మరో శుభావార్త చెప్పింది. కొత్త సామాజిక పించన్ల దరఖాస్తుల విషయంలో ముఖ్యమైన స్పష్టీకరణ ఇచ్చింది. దరఖాస్తు చేసేటప్పుడు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు వెంటనే అందుబాటులో లేకపోయినా సరే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ తెలిపింది. అయితే దరఖాస్తులను పరిశీలించే సమయంలో మాత్రం సంబంధిత ధ్రువపత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని సూచించింది. అర్హులైన వ్యక్తులు సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఈ నిర్ణయం వల్ల చాలామంది అర్హులైన వ్యక్తులు సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఏర్పడింది. గీత కార్మికుల విషయంలో ఆబ్కారీ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధ్రువీకరణ పత్రం లేకపోయినా ఆధార్ కార్డు, రేషన్ కార్డుతోనే దరఖాస్తు చేసుకోవచ్చు. ఒంటరి మహిళలకు తహసీల్దారు ధ్రువపత్రం, దివ్యాంగులకు సదరం లేదా యూడీఐడీ, చేనేత కార్మికులకు సంబంధిత శాఖ సహాయ డైరెక్టర్ ధ్రువీకరణ పత్రం అవసరం. సెప్టెంబర్ 15వరకు చేయూత పించన్ల దరఖాస్తు గడువు పొడిగింపు ఈ పత్రాలు దరఖాస్తు సమయంలో లేకపోయినా సమస్య లేదు. కానీ ఎంపిక ప్రక్రియలో వాటిని సమర్పించకపోతే దరఖాస్తు తిరస్కరించబడే అవకాశం ఉంది. గతంలో పింఛను పొందినా ఏదైనా కారణంతో నిలిపివేయబడిన వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. చేయూత పింఛన్ల దరఖాస్తులకు మొదట జూలై 31వరకు గడువు ఉంది. అయితే చాలా మంది ఇంకా దరఖాస్తు చేయలేదని గమనించి ప్రభుత్వం సెప్టెంబర్ 15వరకు గడువును పొడిగించింది. ఆగస్టు 9 నుంచి ఐదు కేటగిరీల్లో దరఖాస్తుల స్వీకరణ ఆగస్టు 9 నుంచి ఐదు కేటగిరీల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలు, నగరాల్లో బిల్ కలెక్టర్లు క్షేత్రస్థాయి పరిశీలన చేసి అర్హులను ఎంపిక చేస్తారు. ఆగస్టు 30 వరకు ఇప్పటికే 4.34 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో వితంతువుల నుంచి మాత్రమే 2.64 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గడువు పొడిగింపు వల్ల మరో 50 వేలకు పైగా దరఖాస్తులు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్తగా 2.50 లక్షల మందికి చేయూత పింఛన్లు మంజూరు చేయాలని లక్ష్యం రాష్ట్రప్రభుత్వం కొత్తగా 2.50 లక్షల మందికి చేయూత పింఛన్లు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిర్ణయాలు అర్హులైన పేదలకు, ముఖ్యంగా వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులకు పెద్ద ఉపశమనం కలిగిస్తాయి. ధ్రువపత్రాలు సమయానికి సిద్ధం కాకపోయినా ముందుగా దరఖాస్తు చేసుకుని తర్వాత పత్రాలు సమర్పించే అవకాశం ఉండటం వల్ల అనేక మంది ప్రయోజనం పొందగలుగుతారు. అర్హులైనవారు సెప్టెంబర్ 15లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## 420హామీలతో రేవంత్ పాలన

**బీఆర్ఎస్ నాయకులు మూర్తి రాజేందర్ రెడ్డి**




**మహాన్ న్యూస్,, దుబ్బాక, సెప్టెంబర్ 05:** రాష్ట్రంలో 420హామీలపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలన నడుస్తోందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూర్తి రాజేందర్ రెడ్డి అన్నారు. దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతు ధర్నా కార్యక్రమానికి కౌన్సిలర్ సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డితో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూర్తి రాజేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు కలిసి చేర్వాపూర్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలతో తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వేయి రోజులు గడిచినా ఒక్క హామీ నెరవేర్చని చరిత్ర కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు.

## మృతుడి కుటుంబానికి ఆఖిల రాజ్ పౌండేషన్ 50 కిలోల బియ్యం అందజేత




**మహాన్ న్యూస్,దుబ్బాక,సెప్టెంబర్ 05:** దుబ్బాక మండల పరిధిలోని ఘోసనుపల్లి గ్రామానికి చెందిన శనిగరం పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అఖిల రాజ్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కూకట్‌పల్లి ఎస్ఐ తౌడా సత్యనారాయణ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తామని తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల రాజ్ ఫౌండేషన్ ప్రతినిధులు పాకనాటి రాజు,శనిగరం చిన్న బాలరాజు, యాదగిరి,బుమయ్య, నర్సయ్య,సునీల్,కిషన్, మినయ్య,సుధాకర్,భాస్కర్, రెడ్డబోయిన నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

**రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**బీడీ కార్మికుల పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి**

**ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి వినతులు**




**మహాన్ న్యూస్,దుబ్బాక: సెప్టెంబర్ 05:** వర్షాకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు చింత రాజు కోరారు. ఈ మేరకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పెన్షన్లు విడుదల చేయాలి బీడీ కార్మికులకు రావాల్సిన పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ కార్మికుల ప్రతినిధులు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. పెన్షన్లతో పాటు బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వారి సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో బలంగా గళం వినిపించాలని విజ్ఞప్తి చేశారు. రైస్ మిల్లర్లు, బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

**రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**బీడీ కార్మికుల పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి**

**ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి వినతులు**



**మహాన్ న్యూస్,, దుబ్బాక: సెప్టెంబర్ 05:** వర్షాకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు చింత రాజు కోరారు. ఈ మేరకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి ష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పెన్షన్లు విడుదల చేయాలి బీడీ కార్మికులకు రావాల్సిన పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ కార్మికుల ప్రతినిధులు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. పెన్షన్లతో పాటు బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వారి సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో బలంగా గళం వినిపించాలని విజ్ఞప్తి చేశారు. రైస్ మిల్లర్లు, బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## రామక్కపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బొప్పాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**సర్పంచ్ భాను ప్రసాద్ విజ్ఞప్తితో 150 మందికి పైగా ఓపీ సేవలు**

**బీపీ, షుగర్, మలేరియా, డెంగ్యూ పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ**



**మహాన్ న్యూస్, దుబ్బాక, సెప్టెంబర్ 05-** అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని బొప్పాపూర్ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా బొప్పాపూర్ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ విజ్ఞప్తి మేరకు రామక్కపేట పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం బొప్పాపూర్‌లో సీజనల్ వ్యాధులపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జ్వరం, జలుబు వంటి సీజనల్ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలతో పాటు మలేరియా, డెంగ్యూ పరీక్షలు కూడా చేశారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సుమారు 150 మందికి పైగా ఓపీ సేవలు అందించారు. గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్య సిబ్బంది సూచించారు. వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రామక్కపేట పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బందికి సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యానికి అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొనాపురం పద్మ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


మహాన్ న్యూస్

## ఈరోజు కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని వేషాధారణలో నా మనవరాలు కర్నాటి కలస్వి



ఈరోజు శ్రీకృష్ణ జన్మదినం సందర్భంగా శ్రీకృష్ణాష్టమి రోజున నా మనవరాలు కలస్వి నా కర్నాటివంశంలో పుట్టిన మొదటి నా జాతి రత్నం నా ఇంటి మహాలక్ష్మి మా అమ్మ స్వర్గీయ చుక్కమ్మ గా నా కొడుకు కర్నాటి చంద్రకాంత్ నా కోడలు చైతన్య గార్ల ముద్దుల కూతురు నా ముద్దుల మనవరాలు పాల బుగ్గల మనవరాలుగా పసిపాపగా చిన్ని కృష్ణుని వేషాధారణలో వారి తల్లి నా కోడలు చైతన్య కలస్వి ని శ్రీకృష్ణుని వేషధారణలో చూసుకొని మురిసిపోయిన నేను వారి తాతగా కర్నాటి మనోహర్ గా నా కొడుకుకు తండ్రిగా నా కోడలుకు మామగా నా మనవరాలికి ముద్దుల తాతగా మురిసిపోతున్న మురిపాల కలస్వి నీవు భవిష్యత్తులో మంచి చదువులు చదివి నా కోరిక మేరకు నీవు ఐఏఎస్ కావాలని మీ తాత కలలను నిజం చేయాలని కర్నాటి వంశంలో నీవే నా మొదటి మనవరాలివి మీ పేరు మీ నాన్నమ్మ గారి పేరు పెట్టినందుకు నాన్నమ్మ గారి అంత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ప్రతి దినము ప్రతిక్షణం అనుదినము అనుక్షణం పరితపిస్తున్న మీ తాత కర్నాటి మీ తాతగారి ఆశయాలను ఆశలను తీర్చిదిద్దాలని మీ యొక్క పట్టుదలకు మీ యొక్క చురుకుదనానికి ఆ భగవంతుడు మంచి జ్ఞానాన్ని ప్రసాదించి మంచి చదువును ప్రసాదించి ఉన్నత స్థాయి అధికారిగా నీవు ఆ స్థాయికి ఎదగాలని ఆ భగవంతుడిని వేడుకుంటూ శ్రీకృష్ణ జన్మదినం సందర్భంగా నా కర్నాటి కుటుంబ సభ్యులకు నా బిడ్డలకు నా అల్లుళ్లకు నా మనవలకు నా మనవరాళ్లకు అందరికీ నా కూతుర్లకు తండ్రిగా నా అల్లుళ్లకు మామగా నా కొడుకు కోడలుకు తండ్రిగా కుటుంబ యజమానిగా కర్నాటి వంశానికి యజమానిగా మీ అందరికీ కృష్ణాష్టమి సందర్భంగా మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి కుటుంబ పెద్ద దిక్కుగా అందరిని అందలమెక్కించిన తండ్రిగా కర్నాటి మనోహర్ గా ప్రజాసేవకుడిగా సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం నా దేహాన్ని మొత్తం ప్రజాసేవకే అంకితం చేస్తున్న మీ కర్నాటి మనోహర్

## ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న ఎం కోదండరామ్ గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్





ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న యం కోదండరాం గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి పూర్తి పేరు ముద్దసాని కోదండరామిరెడ్డి జననం, 5 సెప్టెంబర్ 1955 ప్రసిద్ధంతా ప్రొఫెసర్ కోదండరాం అని పిలుస్తారు ఒక భారతీయ కార్యకర్త రిటైజ్ ప్రొఫెసర్ రాజనీతి శాస్త్రం మరియు రాజకీయ నాయకుడు ఆయన మార్చి 2018లో తెలంగాణ జన సమితి టీజేఎస్ అనే రాజకీయ పార్టీని స్థాపించినాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంతో ఏర్పడిన తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ టీజేఏసీ కి ఆయన చైర్మన్ గా కూడా పనిచేసినడు ఆయన హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి రాజనీతి శాస్త్ర ప్రొఫెసర్గా పదవి విరమణ చేశాడు ప్రొఫెసర్ కోదండరాం ఆగస్టు 2024 గవర్నర్ కోట కింద తెలంగాణ శాసనమండలి శాసనమండలికి సభ్యులుగా ఎమ్మెల్సీ నామినేట్ చేయబడ్డాడు తెలంగాణ శాసన మండలి సభ్యుడు పదవీ బాధ్యతలు స్వీకరించిన తేదీ 26 ఏప్రిల్ 20 26 ప్రస్తుత పదవిలో ఉన్నవారు పదవీకాలం 16 ఆగస్ట్ 20 24 నుండి 13 ఆగస్టు 2025 వ్యక్తిగత వివరాలు పుట్టింది, 5 సెప్టెంబర్ 1955 వయసు 70 సంవత్సరములు పార్టీ తెలంగాణ జన సమితి విద్య ఎం ఏ ఎం ఎల్ పి హెచ్ డి వృత్తి ప్రొఫెసర్ పదవి విరమణ పొందిన రాజకీయవేత్త గవర్నర్ కోట కింద తెలంగాణ శాసనమండలి సభ్యుడిగా ఎమ్మెల్సీ ఎం కోదండరాం నియామకంపై సుప్రీంకోర్టు 13 ఆగస్టు 2025న సిటీ ప్రొఫెసర్ కోదండరాం మరియు జర్నలిస్ట్ అమీర్ అలీ మునుపటి నియామకాలను సుప్రీంకోర్టు కొట్టి వేసిన తీర్పును అనుసరించి 30 తారీకు ఆగస్టు 2025న గవర్నర్ కోట కింద ఎమ్మెల్సీ సీట్ల కోసం మహమ్మద్ అజారుద్దీన్ మరియు ప్రొఫెసర్ ఏం కోదండ రాముల పేర్లను క్యాబినెట్ సిఫార్సు చేసింది గవర్నర్ శివప్రసాద్ శుక్ల 25 ఏప్రిల్ 20 26న దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఎమ్మెల్సీ నామినేషన్ను ఆమోదించాడు బాల్యం ముద్దసాని కోదండరాం 1955 సెప్టెంబర్ ఐదున తెలంగాణ రాష్ట్రంలోని బెల్లంపల్లి జిల్లా నన్నేలుకు చెందిన రైతు తండ్రి ఎం వెంకటమ్మ తండ్రి ఏం జనార్దన్ రెడ్డి దంపతులకు జన్మించినాడు ఆయన పుట్టినరోజు భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంతో ఈ కీభవిస్తుంది ఆయనకు ఐదుగురు సోదరీమణులు మరియు ఒక సోదరుడు ఉన్నాడు ఆయన ముద్దసాని సుశీలను వివాహం చేసుకున్నాడు తెలంగాణ ఉద్యమం గత 305 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పునాది వేసిన అనేక సంస్థలను ప్రొఫెసర్ కోదండరాం స్థాపించి వాటితో కలిసి పనిచేశాడు ఆయన భాగస్వామిగా ఉన్న కొన్ని ముఖ్యమైన సంస్థలు మరియు కార్యక్రమాలలో ఆంధ్ర ప్రదేశ్ సివిల్ లిబర్టీస్ కమిటీ ఏపీ సి ఎల్ సి ఉమెన్ రైట్స్ పూరన్ హెచ్ ఆర్ ఎఫ్ సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ సి డబ్ల్యూ ఎస్ వరల్డ్ సోషల్ పురం మరియు తెలంగాణ విద్యావంతులు వేదిక టీవీ వి ఉన్నాయి ఆయన సుప్రీంకోర్టు కమిషన్కు సలహాదారుగా కూడా నియమితులై భారత దేశంలో ఆహార భద్రత సమస్యపై పనిచేసినాడు ఆయన భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పోలవరం ప్రాజెక్టును తాత్కాలికంగా నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు స్టే ఆర్డర్ జారీ చేయడంతో ప్రొఫెసర్ కోదండరాం కీలకపాత్ర పోషించినాడు ఆయన దివంగత ప్రొఫెసర్ జయశంకర్ తో సహా అనేకమంది ప్రముఖ తెలంగాణ కార్యకర్తలతో నేరుగా కలిసి పనిచేశాడు అన్ని సంస్థలను ఏకం చేసి ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి పునాది వేయడంతో టీవీ లేక పాత్ర పోషించినందున దాని ముఖ్య సభ్యుడైన ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ టీజేఏసీ కి నాయకత్వం వహించడానికి ఆదర్శప్రాయులు 2009 డిసెంబర్లో ప్రొఫెసర్ కోదండరాం కన్వీనర్ గా ఏర్పడిన టీజేఏసీ అని రాజకీయ రాజకీయ ఈతర సంస్థలను ఉద్యమ సమయంలో సహాయ నిరాకరణ మిలియన్ మార్చ్ ఉంటావార్పు సకలజనుల సమ్మె సాగరహారం చలో మై హైదరాబాద్ వంటి విజయవంతమైన కార్యక్రమాలతో చరిత్రలోనే అతిపెద్ద రాజకీయ సభలను నిర్వహించడంతో టీజేఏసీ కీలకపాత్ర పోషించింది తెలంగాణ జన సమితి ఆయన 2018 మార్చిలో టీజేఎస్ తెలంగాణ జన సమితి అని తన రాజకీయ పార్టీని ప్రారంభించారు అవార్డులు వరల్డ్ పీస్ ఫెస్టివల్ అవార్డు 2014 శాంతి దూత అవార్డు లభించింది ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న కోదండరామ్ గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్ణాటక మీరు మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో భార్య బిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ నేను అభిమానించి మీ అభిమాని కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్ గ్రహిత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

## ఈరోజు కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని వేషాధారణలో నా మనవడు నా రెండవ కూతురు కొడుకు లక్కీ



ఈరోజు శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా నా మనవడు లక్కీ నా రెండవ కూతురు ముద్దుల కొడుకు ఇద్దరి కూతుర్ల తర్వాత మూడవ కొడుకుగా ముద్దుల కొడుకుగా మురిపాల కొడుకుగా పాల బుగ్గల కొడుకుగా పసి బాలుడుగా చిన్ని కృష్ణుడు వేషాధారణలో వారి తల్లి నా బిడ్డ అర్చన వానికి శ్రీకృష్ణుని వేషాధారణలో చూసుకొని మురిసిపోయిన నేను వారి తాతగా కర్నాటి మనోహర్ గా నా బిడ్డకు తండ్రిగా నా మనవరాళ్లను నా మనుమలను చూసి చాలా సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను అలాగే మా ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్ వాని కూతురు కర్నాటి కలస్వి మొత్తం నా బిడ్డ కూతుళ్లు నా బిడ్డల కొడుకులు మరియు నా మనవరాలు కర్నాటి కలస్వి మొత్తం టోటల్ నా బిడ్డ కూతుర్లు నా బిడ్డల కొడుకులు నా ముద్దుల మనవరాలు కలస్వి వీరందరిని లెక్కిస్తే పదిమంది అని సంతోషిస్తున్నాను ఈరోజు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నా కుటుంబ సభ్యులకు నా కర్నాటి కుటుంబానికి నా బిడ్డలకు అల్లుళ్లకు నా కొడుకు కోడలు నా ముద్దుల మనవరాలు కలస్వికి ముద్దులతో శుభరాత్రి మీ అందరికీ తాత మీ అమ్మలకు డాడీ మీ నాన్నలకు మామ కర్నాటి మనోహర్ మహేశ్వరం

## ధర్మవీర్ భారతి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్




స్వర్గస్తులు ధర్మవీర్ భారతి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 25 డిసెంబర్ 1926 మరణము, 4, సెప్టెంబర్ 1997 భారతదేశానికి చెందిన హిందీ కవి రచయిత నాటక కర్త సామాజిక ఆలోచనకుడు ఆయన 1960 నుండి 1987 వరకు హిందీ వారపత్రిక ధర్మ యుగ ప్రధాన సంపాదకుడిగా పని చేసినాడు జననము 25 డిసెంబర్ 1926 జన్మస్థలము అలహాబాద్ యునైటెడ్ ప్రావిన్సిస్ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము, 4 సెప్టెంబర్ 1997 వయస్సు 70 సంవత్సరములు మరణ స్థలము బొంబాయి మహారాష్ట్ర భారతదేశం వృత్తి రచయిత వ్యాసకర్త నవల రచయిత కవి జాతీయత భారతీయుడు విద్య ఎంఏ హిందీ పిహెచ్డి పూర్వ విద్యార్థి అలహాబాద్ విశ్వవిద్యాలయం ప్రసిద్ధ రచనలు గుణ హోమ్ కా దేవత 1949 నవల సూరజ్ క సాత్వాన్ గోడ 1952 నవల అంతయుగ్గ 1953 నాటకం, పురస్కారాలు 1972 పద్మశ్రీ, 1984 ర్యాలీ టర్మరిక్ ఉత్తమ జర్నలిజం పురస్కారం, 1988 మహారాణా మే వార్ ఫౌండేషన్ ఉత్తమ నాటక రచయిత పురస్కారం, 1989 సంగీత నాటక అకాడమీ పురస్కారం రాజేంద్రప్రసాద్ శిఖర్ సన్మాన్ భారత్ భారతి సన్మాన్, 1994 మహారాష్ట్ర గౌరవ్ కొడియా మ్యాస్ వ్యాస సమ్మన్ దాంపత్య భాగస్వామి కాంతా భారతి వివాహము 1954 మొదటి భార్య పుష్పవతి భారతి రెండవ భార్య పిల్లలు కుమార్తె పరిమిత మొదటి భార్య ద్వారా కుమారుడు కృషిక్ భారతి కుమార్తె ప్రజ్ఞ భారతి రెండో భారీ ద్వారా భారతదేశం 1972లో ఆయనకు సాహిత్య రంగంలో పద్మశ్రీ పురస్కారం ప్రదానం చేసింది ఆయన రచించిన గుణ హోమ్ కా దేవత నవల ఒక క్లాసిక్ రచనగా గుర్తింపు పొందింది భారతి రచించిన సూరజ్ క సాత్వాన్ కూడా నవల ఆధారంగా శ్యామ్ బెనగల్ 1992లో అదే పేరుతో తెరకెక్కించిన చరణ చిత్రం జాతీయ చలనచిత్ర పురస్కారం గెలుచుకుంది మహాభారతం అనంతరం పరిస్థితులు నైపద్యంలో చేరుకొని రచించిన ఆయన నాటకం అందయుగును అనేక నాకటక బృందాలు తరచుగా ప్రదర్శిస్తూ ఉంటాయి. 1988లో సంగీత నాటక అకాడమీ భారత జాతీయ సంగీత వృత్త నాటక అకాడమీ ఆయనకు నాటక రచన హిందీ విభాగంలో సంగీత నాటక అకాడమీ పురస్కారం ప్రధానం చేసింది ప్రారంభ జీవితం ధర్మవీర్ భారతి 26 డిసెంబర్ 19 26 రోజున అలహాబాద్ లోని ఒక కాయస్థ కుటుంబంలో చిరంజీవిలాల్ చందాదేవి దంపతులకు జన్మించినాడు ఆయన తండ్రి చిన్న వయసులోనే మరణించడంతో కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంది ఆయనకు డాక్టర్ వీర్ బాల అనే సోదరి ఉండేది ఆయన 1946లో అలహాబాద్ విశ్వవిద్యాలయం నుండి హిందీలో ఎంఏ పట్టా పొందాడు హిందీలో అత్యధిక మార్పులు సాధించినందుకు చింతామణి ఘోష్ పురస్కారం అందుకున్నాడు ఈ కాలంలో ధర్మవీర్ భారతి అభ్యుదయ సంఘం పత్రికలకు ఉపసంపాదకుడిగా పని చేసినాడు పెద్ద సాహిత్యం అని అంశంపై డాక్టర్ ధీరేంద్ర వర్మ పర్యవేక్షణలో 1954లో పిహెచ్డి పూర్తి చేసి అలహాబాద్ విశ్వవిద్యాలయంలో హిందీ అధ్యాపకుడిగా నియమితుడు అయ్యాడు 1950 దర్శకం భారతి జీవితంలో అత్యంత సృజనాత్మక కాలంగా అని నిలిచింది ఈ సమయంలో ఆయన అనేక నవలలు నాటకాలు కవితలు వ్యాసాలు విమర్శనాత్మక అదరచనలు చేశాడు పత్రికా రంగం బొంబాయి 1960లో టైమ్స్ గ్రూప్ ఆయనను ప్రముఖ హిందీ వారపత్రిక ధర్మయోగ్ ప్రధాన సంపాదకుడిగా నియమించింది అనంతరం ఆయన బొంబాయి కి ప్రస్తుతం ముంబై మారాడు 1987 వరకు ఆయన ధర్మ యుగ సంపాదకుడిగా కొనసాగినాడు ఈ దీర్ఘకాలంలో ఆ పత్రిక దేశంలో అత్యంత ప్రజాధరణ పొందిన హిందీ వార పత్రికగా ఎదిగి హిందీ పత్రిక రంగానికి కొన్ని శిఖరాలను తీసుకువెళ్లింది క్షేత్రస్థాయి పాత్రికేయుడిగా భారతీయ బాంగ్లాదేశ్ విమోచన కు దారి తీసిన భారత్ పాకిస్తాన్ యుద్ధానికి ప్రత్యక్షంగా కవర్ చేశాడు వ్యక్తిగత జీవితము 1954లో భారతి కాంతా భారతిని వివాహం చేసుకున్నాడు వీరికి ఒక కుమార్తె జన్మని తిండి తరువాత ఆయన పుష్ప భారతిని వివాహం చేసుకున్నాడు ఈ దంపతులకు ఇద్దరు సంతానం కలిగారు భారతి గుండె సమ్మెత వ్యాధులతో బాధపడుతూ స్వల్ప అనారోగ్యం అనంతరం 1997లో మరణించినారు పురస్కారాలు, 1972లో భారత ప్రభుత్వం చే పద్మశ్రీ, రాజేంద్రప్రసాద్ శిఖర్ సమాన్, భారత్ భారతి సమ్మన్, మహారాష్ట్ర గౌరవ్ 1994, కొడియ న్యాస్ పురస్కారం, వ్యాస సమ్మన్, 1984 వ్యాలీ టెర్మిరిక్ ఉత్తమ జర్నలిజం పురస్కారం, 1988లో మహారాణా మేవారు ఫౌండేషన్ ఉత్తమ నాటక రచయిత పురస్కారం, 1989లో సంగీత నాటక అకాడమీ ఢిల్లీ పురస్కారం, ఈరోజు స్వర్గీయ ధర్మవీర్ భారతి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు అందరికీ సుపరిచితుడు అందరి ఆత్మీయుడు మీ కర్నాటి

## గురువులే భవిష్యత్తుకు బాటలు వేస్తారు

**ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు..**

**ఉపాధ్యాయులకు విద్యార్థుల ఘన సత్కారంలిలిలి**



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 5** సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాల రాజంపేట గురుపూజోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థిని, విద్యార్థులు శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తున్న ఉపాధ్యాయుల సేవలను స్మరించుకున్నారు. గురువులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ గౌరవాభిమానాలనూటుకున్నారు. యవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రామక్కపేట పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బందికి సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యానికి అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొనాపురం పద్మ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలూరి బైరాగి గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్



ఈరోజు స్వర్గీయ బైరాగి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఆలూరి బైరాగి 1925 నుండి 1978 వరకు ప్రముఖ కవి కథ రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత మానవతావాది ప్రఖ్యాత కవి రచయిత జననము ఆలూరి బైరాగి చౌదరి, 5 సెప్టెంబర్ 1925 తెనాలి తాలూకా లోని ఐతానగరం గ్రామంలో జన్మించినాడు మరణము, 9 సెప్టెంబర్ 1978 మరణ స్థలము హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఆలూరి వైరాగి ప్రసిద్ధి నూతిలో గొంతికలు కవితా సంపుటి మతం హిందూ ఆ జన్మ బ్రహ్మచారి తండ్రి ఆలూరి వెంకట్రాయుడు తల్లి సరస్వతి పురస్కారాలు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత జననము విద్య బైరాగి చౌదరి తెనాలి తాలూకాలో5 సెప్టెంబర్ 1925 రోజున ఆలూరి వెంకటరాయుడు సరస్వతి దంపతులకు మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించినాడు బైరాగి రెండవ తరగతి వరకే తెలుగులో చదువుకున్నాడు ఆయన తండ్రి దేశభక్తులు తండ్రి హిందీ చదవమని ప్రోత్సహించడంతో 1935 ప్రాంతాల్లో ఎలమంచిలి వెంకటప్పయ్య స్థాపించిన హిందీ పాఠశాలలో చేరారు 13వ ఏటా హిందీలో ఉన్నత విద్య అభ్యసించడానికి ఆయన ఉత్తరాది వెళ్లారు 15 హిందీలో కవితలు రాసి కవి సమ్మేళనాలలో పాల్గొన్నాడు తన కవిత వ్యాసంగపు తొలినాళ్లలోనే పలాయన్ అనే పేరుతో హిందీ కవిత సంకలనం ప్రచురించినాడు బైరాగి తండ్రి అడుగుజాడలలో 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు ఆ తరువాత నెలకొల్పిన రాడికల్స్ డెమొక్రటిక్ పార్టీకి అంకితమయ్యాడు స్వతహాగా ఇంగ్లీషు నేర్చుకొని ఇంగ్లీషులో మంచి ప్రావీణ్యం సంపాదించినాడు 1946లో గుంటూరు జిల్లా పత్తిపాడు హైస్కూల్లో హిందీ ఉపాధ్యాయుడుగా చేరాడు బైరాగి బహు భాషా కోవిదుడు వీరికి తెలుగు హిందీ ఇంగ్లీష్ భాషలలో పాటు బెంగాలీ ఉర్దూ భాషలలో కూడా ప్రవేశం ఉంది రచన వ్యాసంగం బైరాగి పినతండ్రి చందమామ వ్యవస్థాపకులలో ఒకరైన చక్రపాణి ఆలూరి వెంకట సుబ్బారావు హిందీ చందమామకు సంపాదకత్వం వహించమని కోరడంతో ముఖ మద్రాసు కుమార్ చాడు హిందీ చందమామలో పిల్లల కొరకు చిట్టి చిట్టి కవితలు కథలు రాశాడు తొలి నుంచి స్వేచ్ఛ జీవి అయిన వైరాగే చందమామలో కొనసాగలేక బయటకు వెళ్ళిపోయాడు తెలుగులో భైరాయి మొదటి కవిత సంకలనం చీకటి నీడను ప్రచురించాడు నూతిలో గొంతికలు దివ్య భవనం కథ సంపుటిని ప్రచురించినాడు బైరాగి రచనలలో కెల్లా నూతిలో గొంతుకలు ఆయన ఉత్కృష్ట రచన బైరాగి స్వతంత్ర భావాలు గల వ్యక్తి ఆయన తన పంతా మార్చుకోవాలని ఎవరైనా సలహా ఇచ్చిన నవి ఊరుకునేవారు తప్ప తన భావాలను మార్చుకునేవారు కాదు చాలా నిరారంబరంగా జీవించినాడు 1978లో క్షయ వ్యాధికి గురయ్యాడు మిత్రులు ఎంత బతిమిలాడిన వైద్యం పట్ల ఆసక్తి చూపలేదు చివరి రోజులలో ఆయన తన మకాం హైదరాబాద్కు మార్చాడు ఆంగ్లంలో ఒక మంచి నవల రాశారు ఆయన నవల నాటకం కొన్ని అముద్రి తాలుగానే మిగిలిపోయాయి బెంగాలీ భాష కూడా నేర్చుకున్న బెంగాలీలో జీవానంద దాస్ అనే కవి ఆయనకి చాలా ఇష్టం మరణము ఆ జన్మ బ్రహ్మచారి అయిన బైరాగి 54 ఏళ్ల వయసులో, 9 సెప్టెంబర్ 1978లో మరణించినాడు తెలుగు సాహిత్యంలో ఒక ధ్రువతార నేలరాలిపోయింది భైరాయికి మరణ అనంతరం 1984లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ప్రధానం చేశారు బైరాగి మబ్బుల్లో పసిపాపల నవ్వులను చూడగలిగారు కొండలపైకి కులికే కిరణాలకు మురిసిపోగలిగారు అడవులలో వికసించే నవ్వులకు పరవశించగలిగారు బైరాగి ఒక క్లిష్ట ప్రశ్న ఒక నిఘూడ ప్రహేలిక ఒక దుర్భేద్యం పద్మవ్యూహం నార్ల వెంకటేశ్వరరావు ఈరోజు బైరాగి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరిగిన యోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

## ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.





**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ :5** ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జూనియర్ సివిల్ జడ్జి కమ్ స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి టి. కలిందింది దుర్గారాణి గారు హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు, రాజ్యాంగ విలువలు మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాలల హక్కులు, బాల్య వివాహాల నిషేధం, బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం (ఫూజూూ చాఫ్), బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మహిళలు మరియు బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలపై వివరించారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, వ్యక్తిగత సమాచార భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులతో ఆన్‌లైన్‌లో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఎటువంటి భయాందోళనలకు గురికావద్దని తెలిపారు. చట్టం ప్రతి ఒక్కరికీ సమాన రక్షణ కల్పిస్తుందని, అవసరమైన వారికి ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. జాతీయ న్యాయ సేవల సంస్థ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల సంస్థ (ఝూూూ), జిల్లా న్యాయ సేవల సంస్థ (ఖూూూ) ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం, సలహాలు మరియు ఇతర న్యాయ సేవలను ప్రజలు, ముఖ్యంగా అర్హులైన విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని, చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతను కూడా పెంపొందించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. ప్రతి విద్యార్థి చట్టాలను తెలుసుకొని, ఇతరుల హక్కులను గౌరవిస్తూ మంచి పౌరుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు న్యాయ అవగాహన కల్పించడంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. న్యాయ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చట్టపరమైన అంశాలపై విలువైన సమాచారం అందిందని పాఠశాల సిబ్బంది తెలిపారు

## ఎస్ఐఆర్ అనామలిస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంగీత**



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 5** ఈనెల 5, 6,12,13, తేదీల్లో స్పెషల్ కంపేయిన్ నిర్వహణ. సంగారెడ్డి, సెప్టెంబర్ 5: ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలో గుర్తించిన వ్యత్యాసాలు (అనామలిస్), నో మ్యాపింగ్ ఓటర్లకు ఆలస్యం చేయకుండా నోటీసులు జారీ చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ ) స్పెషల్ కంపేయిన్ లలో బూత్ లెవల్ అధికారులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంగీత ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలో ఎస్ఐఆర్ అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ,ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ ) స్పెషల్ కంపేయిన్ వంటి తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు, ఎస్ఐఆర్, అనామలిస్ ,నో మ్యాపింగ్ ఓటర్లకు బూత్ లెవల్ అధికారులు వేగంగా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. నోటీసులు జారీ చేయడంలో ఆలస్యం చేయవద్దని, నోటీసు అందుకున్న ఓటరు విచారణకు తప్పనిసరిగా హాజరై సంబంధిత వివరాలు సమర్పించాలని తెలిపారు. ఓటరు కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అవసరమైన పత్రాలతో విచారణకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. బీఎల్ఓలు ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాలను ఓటర్లకు పూర్తిగా తెలియజేయాలని సూచించారు. ఓటర్లు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదాని వివరాలను సమర్పించాలని తెలిపారు. నోటీసులు జారీ చేసేటప్పుడు అందులో స్థలం, తేదీ, సమయం స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి పౌరుడు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలను రిశీలించుకోవాలని సూచించారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు మొదటి దశ ఈ నెల 5 ,6వ తేదీ ఆదివారం , రెండవదశ 12వ తేదీ శనివారం, 13వ తేదీ ఆదివారం స్పెషల్ కంపేయిన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైన సవరణలు ఉంటే నిర్ణీత ఫారాల ద్వారా దరఖాస్తు చే సుకునేందుకు ,బి ఎల్ ఓ లు సహకార్తిస్తారని అన్నారు .జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ ) స్పెషల్ కంపేయిన్ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 5,6, 12, 13 తేదీ లలో స్పెషల్ కంపేయిన్ కొనసాగనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటర్లు తమకు కల్పించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ ) స్పెషల్ కంపేయిన్లు జరిగే రోజుల్లో సంబంధిత బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) నిర్దేశిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా హాజరవుతారని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సూచించారు. దరఖాస్తుదారులు, ఓటర్లు తమకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలకు హాజరై ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించుకోవాలని సూచించారు. ముఖ్యంగా తమ పేరు జాబితాలో ఉందో లేదో, నమోదైన వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో పేర్లు, చిరునామా, ఇతర వివరాల్లో తప్పులు, మార్పులు లేదా లోపాలు ఉంటే వాటిని గుర్తించి సవరణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సంబంధిత ఈఆర్ఓ లు , ఏఈఆర్ఓలు కార్యాలయాల్లో కూడా క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సమర్పించవచ్చని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు స్పెషల్ కంపేయిన్ కార్యక్రమం సద్వినియోగం చేసుకుని ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన సవరణలు ఉంటే నిర్ణీత ఫారాల ద్వారా సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు అందించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, ఈఆర్ఓలు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ స్వస్తిక్ హాస్పిటల్ ప్రారంభోత్సవ ముఖ్య గౌరవ అతిధి శ్రీ కొలను హనుమంత రెడ్డి కాంగ్రెస్.



మేడ్చల్ పత్రిక విలేఖరి సెప్టెంబర్ ఐదు--- కుర్ర రవీందర్ గౌడ్. మహా న్ న్యూస్. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి వాసులు ఎల్లం బోయ గోపాల్ రెడ్డి గారు నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ స్వస్తిక్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య గౌరవ అతిథిగా శ్రీ కొలను హనుమంత రెడ్డి విచ్చేసి నూతన హాస్పిటల్ ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎల్లబోయే గోపాల్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమంత రెడ్డి గారు ఆకాంక్షించారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని బండారి లేఅవుట్ డివిజన్ రాజీవ్ గృహకల్ప వద్ద సిసి రోడ్ల నిర్మాణ పను నాకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి లేఅవుట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కార్యవర్గము శ్రేయోభిలాషులు పార్టీ అభిమానులు మహిళా నారీమణులు బాచుపల్లి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ బైక్ ర్యాలీ.



**మహాను న్యూస్ సెప్టెంబర్ 5 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కాంగ్రెస్ వెయ్యి రోజుల మోసపూరిత పాలనకు నిరసనగా ఫీజు రిమెంబర్ మెంట్ జాబ్ క్యాలెండర్ యూత్ డిక్లరేషన్ అమలు కోసం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు యువత హక్కుల కోసం జిల్లా పార్టీ కార్యాలయం గండి మైసమ్మ నుండి ఐడిపిఎల్ చౌరస్తా వరకు నాయకులు ఎమ్మెల్సీ శ్రీ శంబిపూర్ రాజు, మరియు శ్రీ ఎమ్మెల్యే వివేకానంద కె.పి ఆధ్వర్యంలో జరిగినది బైక్ ర్యాలీ. ఈ కార్యక్రమంలో మాజీ బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు నాయకులు మైనార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు మహిళా నాయకురాలు అభిమానులు శ్రేయోభిలాషులు యూత్ విభాగం తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చిత్రపటంలో కూన శ్రీశైలం గౌడ్,

**--- బస్తి సంఘాల ప్రతినిధులు ప్రజలు మరియు ఆలయ ధర్మకర్తలు.**



**మేడ్చల్ పత్రిక విలేకరి కుర్ర రవీందర్ గౌడ్, మహాను న్యూస్ సెప్టెంబర్ 5.** షాపూర్ నగర్ నివాసంలో నియోజక వర్గం వివిధ బస్తీల నుండి సమస్యలతో కూడిన వినతులను, ఆలయ పండితుల ఆహ్వాన పత్రాలను స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ అదేవిధంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ఆత్మీయుల వివాహ శుభా కార్యాల కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కూన. అదేవిధంగా నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మేడ్చల్ మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ శ్రావణమాసం చివరి వారం సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు, ఆలయాల కమిటీ ప్రతినిధులు పలు కాలనీలా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ సంఘాల సభ్యులు శ్రేయోభిలాషులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు సమయ పాలన పాటిస్తున్న కుబీర్ మండల వైద్యాధికారి డాక్టర్.విజేష్.



**మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక. తేది: 5-9-2026** కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్.విజేష్ ప్రతి రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం 2 నుండి 3 గుంటల వరకు ఆసుపత్రిలో వివిధ రకాల అనారోగ్య ప్రజలకు అవసరమైన చికిత్స చేస్తు వారికి కాలానికి అనుగుణంగా వచ్చే వ్యాధుల గురించి వివరిస్తూ వాటికి తగిన ఔషధాలు సమ కూరుస్తు ఏదైన పెద్ద అనారోగ్య సమస్య వస్తే ఇక్కడ కానిచో అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించడం జరుగుతుంది.ఇక్కడ ప్రతి రోజు దాదాపు 40 నుంచి 60 వరకు వచ్చే రోగులకు చికిత్స అందిస్తున్నారు.

## హామీలు అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి పోస్టు ఊడక తప్పదు: ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెచ్చరిక




**మహాన్ నరీ?యస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ :5** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా నాలుగో రోజు సంగారెడ్డిలో విద్యార్థి--యువజన నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో నిరసన ప్రదర్శన నిర్వహించి ... అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాల వేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. "వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు వెయ్యి రోజులు పూర్తవుతున్నాయి. అయినా ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య పరిష్కారం కాలేదు, జాబ్ క్యాలెండర్ అమలు కాలేదు, యూత్ డిక్లరేషన్ హామీలు నెరవేరలేదు. యువతకు ఇచ్చిన మాట ఏమైంది? నిరుద్యోగులకు చూపించిన ఆశలు మయ్యాయి?" అంటూ ప్రశ్నించారు. అధికారం కోసం అవగాహన లేకుండా ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా యువత, విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. "రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాషను చూసి విద్యార్థులు, యువత కూడా అదే స్థాయిలో ప్రశ్నిస్తున్నారు. యువతను తక్కువ అంచనా వేయొద్దు" అని అన్నారు. దేశవ్యాప్తంగా యువత తమ హక్కుల కోసం పోరాడిన సందర్భాలను గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్య గొంతును అణచివేయాలని ప్రయత్నించినా యువత ఉద్యమాలు ఆగవని స్పష్టం చేశారు. "హామీలు అమలు చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ పోరాటం మరింత ఉధృతం అవుతుంది. యువత, విద్యార్థుల పక్షాన చివరి వరకు నిలబడతాం అని ఇచ్చిన మాట నిలబెట్టుకునే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం అని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి, యూత్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలి. లేకపోతే ప్రజా ఉద్యమం తీవ్రతరం అవుతుంది" అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెచ్చరించారు. "హామీలు అమలు చేసే వరకు మా పోరాటం ఆగదు... యువతకు న్యాయం జరిగే వరకు మా అడుగులు వెనక్కి పడవు" అంటూ ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ నిరసన ర్యాలీలో విద్యార్థులు, యువజన నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో చంద్ర గౌడ్, మాజీ డీసీసీబీ వైస్ పట్నం మాణిక్యం, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, హకీం, మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మందుల వరలక్ష్మి , మనోహర్ గౌడ్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు యువత నాయకులు శ్రవణ్ రెడ్డి, వాజిత్ పెద్ద ఎత్తున యువకులు విద్యార్థులు పాల్గొన్నారు

## రైతులకు అండగా నిలిచేది బీఆర్ఎస్

**రైతు పొలికేకకు తరలిన చెల్లాపూర్ ప్రజలు**



**మహన్ న్యూస్,దుబ్బాక, సెప్టెంబరు 5:** రైతులకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడే పార్టీ బీఆర్ఎస్ అని మాజీ కౌన్సిలర్, కోఆప్షన్ సభ్యురాలు గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్సిపూర్ వద్ద శనివారం నిర్వహించిన 'రైతు పొలికేక' ధర్నాకు చెల్లాపూర్ నుంచి రైతులు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పిలుపు మేరకు గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో చెల్లాపూర్ నుంచి రైతులు ధర్నాకు హాజరై ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రెండో వార్డు ఇన్‌చార్జి మద్దికుంట నర్సింలు, మాజీ వార్డు అధ్యక్షుడు ఒగ్గు రాములు, బూత్ అధ్యక్షుడు చెరుకు దేవరాజు, సీనియర్ నాయకులు కాపురాబోయిన రాజు, దేవరాజు, బాబు, ఆకుల దేవయ్య, బాలకిషన్, నరేష్, బాలు, నిఖిల్, భాస్కర్, అంతగిరి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.విజేష్



లనిర్మల్ జిల్లా మహాన్ న్యూస్ టి వై జె ఎఫ్ అధ్యక్షులు, నల్లోల్ల లక్ష్మణ్, జిల్లా జనరల్ సెక్రటరీ మచ్చల మధు శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాజీ సర్పంచ్ బి. ఆనంద్, ఏ .విట్టల్, బి.ఈర్బ పాల్గొన్నారు.